జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట









## డిజిటల్ స్వీయ గణనకు ప్రజలు

# ముందుకు రావాలి

- జన గణన 2027 స్వీయ గణనలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం
- ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు



మహబూబ్‌నగర్, మే 9 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : జన గణన 2027లో భాగంగా అమలు చేస్తున్న డిజిటల్ స్వీయ గణన ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శనివారం తన క్యాంపు కార్యాలయంలో పాల్గొని ల్యాప్‌టాప్ ద్వారా స్వయంగా వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఆన్‌లైన్ పోర్టల్ సెల్ఫ్ ఎనుమరేషన్ పోర్టల్ ద్వారా తన వ్యక్తిగత, కుటుంబ వివరాలను నమోదు చేసిన కలెక్టర్, ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో స్వీయ గణనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జన గణన ప్రక్రియను సులభతరం చేయడం, పారదర్శకంగా

## రికార్డులను సక్రమంగా

# నిర్వహించాలి

**నారాయణపేట కలెక్టర్ సీహెచ్ ప్రియాంక**



# ఘోర రోడ్డు ప్రమాదం

**-కారు-స్కూల్ బస్సు ఢీ..డాక్టర్ మృతి**







నాగర్ కర్నూల్ : మే 09 (ప్రజా జ్యోతి) నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణ సమీపంలో శనివారం ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ప్రధాన రహదారిపై సీబీఎం (జదీవీ) కళాశాల ఎదురుగా హరిగిన ఘటనలో కారు,ప్రైవేట్ స్కూల్ బస్సు ఎదురు రెదురుగా



# చెరువుల దోపిడీ

**అక్రమ దందాలకు అడ్డా**
**అడిగి నాథుడు లేడు అడ్డుకునే అధికారులు లేరు?**

నారాయణపేట ప్రతినిధి మే 09 ప్రజా జ్యోతి

నారాయణపేట జిల్లాలో చెరువుల బంకమట్టి దోపిడీ ఇటుక బట్టీల అక్రమ దందా -- చట్టాలను తుంగలించి పర్యావరణ నీకి విగాతం అధికారుల నిర్లక్ష్యం ఎంతవరకు పై చిత్రంలో కనిపిస్తున్నట్టు -- నారాయణపేట



# బంజారా కార్పొరేషన్‌కు వెంటనే నియామకాలు చేయాలి

## – సేవాలాల్ కార్పొరేషన్‌పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి: శివనాయక్



వనపర్తి, మే 9 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పలు కార్పొరేషన్లకు చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లను నియమిస్తూ జి.ఓ.ఆర్.టి నెం.601 విడుదల చేయడం స్వాగతార్హమేనని, అయితే బంజారా సమాజానికి కీలకమైన సంత్ సేవాలాల్ బంజారా కార్పొరేషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం విచారకరమని బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు శివనాయక్ పేర్కొన్నారు. బ్రాహ్మణ, వడ్డెర, మున్నూరుకాపు, యాదవ, వాల్మీకి బోయ తదితర కార్పొరేషన్లకు నియామకాలు చేపట్టిన ప్రభుత్వం, తెలంగాణలో అధిక జనాభా కలిగిన బంజారా గిరిజన సమాజాన్ని ఎందుకు విస్మరిస్తోందో వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. సంత్ సేవాలాల్ బంజారా కార్పొరేషన్ బంజారా యువత, మహిళలు, నిరుద్యోగులు, పేద కుటుంబాల అభివృద్ధికి కీలక వేదికగా నిలుస్తోందని తెలిపారు. అలాంటి కార్పొరేషన్‌ను పక్కన పెట్టడం సమంజసం కాదన్నారు. బంజారా సమాజానికి న్యాయం చేయాలంటే వెంటనే కార్పొరేషన్‌కు చైర్మన్, వైస్ చైర్మన్‌లను నియమించి, తగిన నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. డిమాండ్లను పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా బంజారా సంఘాలతో కలిసి ఆందోళనలు చేపడతామని శివనాయక్ హెచ్చరించారు.

# శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి నామస్మరణతో మార్మోగిన ఆది శిలాక్షేత్రం



**మల్దకల్ మే 09(ప్రజా జ్యోతి):**
ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం భక్తులతో నిండిపోయి శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి నామస్మరణతో మార్మోగిపోయింది.అనేక ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామి వారికి దాసంగాలు సమర్పించారు.ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన సత్రంలో అన్నదానం నిర్వహించారు.గద్వాల కోర్టు ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ భవాని సైదా నాయక్ అన్నదానం ఏర్పాటు చేయగా దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద అర్చకులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా అన్నదాతకు స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీతారాం రెడ్డి,చంద్రశేఖర రావు,చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల సొంతింటి కల సాకారం

## – ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి, మే 9 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కల నెరవేరుతోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే చిన్నమందడి గ్రామానికి చెందిన కురుమయ్య మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా రేకుల ఇల్లు, మట్టి మిద్దెల్లో ఇబ్బందులు ఎదుర్కొన్నానని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.5 లక్షల విలువైన ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో తమ కుటుంబానికి సొంతింటి కల నెరవేరిందని తెలిపారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో సొంతింటి కోసం ఎన్నో కష్టాలు పడ్డ నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ద్వారా అండగా నిలుస్తోందన్నారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ పత్రాలు తీసుకొని ఎంపీడీవో ఆఫీస్ కి రాగలరు

## ఎంపీడీవో సుదర్శన్



**నారాయణపేట ప్రతినిధి మే 09 ప్రజా జ్యోతి**
అందరు పత్రికా విలేకరుల కు నమస్కారం షెడ్యూల్డ్ కులాల ను ఆర్థికంగా బలపరుచుటకు గాను తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు శీఅశ్రీఱఅవ నందు ధరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులు తేది 11.05.2026 న ఉదయం 11.00 గంటల కు నారాయణపేట మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించు లబ్ధిదారుల గుర్తింపు శిబిరం కి సంబంధిత ధరఖాస్తు దారులు హాజరు అగుటకు పత్రికా ముఖం గా తెలుప నైనది. అభ్యర్థులు ఆన్లైన్ పత్రాలు తీసుకొని నారాయణపేట ఎంపీడీవో కార్యాలయానికి రాగలరని తెలియజేశారు నారాయణపేట ఎంపీడీవో సుదర్శన్

# ఆలయ భూముల కౌలు వేలం

## దేవస్థానాలకు రూ.4.24 లక్షల ఆదాయం

**చిన్నంబావి, మే 9 (ప్రజాజ్యోతి)**
మండలంలోని బెక్కెం గ్రామంలో దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని బెక్కేశ్వరస్వామి, చెన్నకేశవస్వామి దేవస్థానాలకు చెందిన వ్యవసాయ భూములను శనివారం బహిరంగ వేలం ద్వారా రైతులకు కౌలుకు ఇచ్చారు. ఈ వేలం ద్వారా రెండు దేవస్థానాలకు కలిపి రూ.4 లక్షల 24 వేల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో రామేశ్వర్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ మధుసూదన్ తెలిపారు.బెక్కేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన 19 ఎకరాల 20 గుంటల సాగుభూమిని కౌలుకు ఇవ్వగా రూ.2 లక్షల 82 వేల ఆదాయం లభించింది. అలాగే చెన్నకేశవస్వామి దేవస్థానం సర్వే నంబర్ 108లోని 11 ఎకరాల 23 గుంటల భూమిని లీజుకు ఇవ్వడం ద్వారా రూ.1 లక్ష 42 వేల ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.వేలంలో పాల్గొన్న రైతులు రెండేళ్లపాటు భూములను సాగు చేసుకునే హక్కు పొందినట్లు తెలిపారు. ఆలయ భూములను పారదర్శకంగా వేలం నిర్వహించడం వల్ల దేవస్థానాల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు.గ్రామస్తుల సమక్షంలో నిర్వహించిన ఈ వేలం కార్యక్రమంలో విమలింక శివకుమార్, గజ్జల ఈదన్న, బిచ్చన్న, గొల్ల శేఖర్, గొల్ల లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ఉపాధి కల్పిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



**నారాయణపేట ప్రతినిధి మే 09 ప్రజా జ్యోతి**
కేంద్రంలో బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (డిన్నర్ ఈజీ ఎస్) జి రామ్ జి గా పేరు మార్పిడి చేయడంతోపాటు నిధులు కూడా తగ్గించిందని సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెగారి దస్తప్ప విమర్శించారు .శనివారం రోజు నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామ శివారులో ఉపాధి పథక పనులను పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడారునేడు కేంద్రం ప్రభుత్వం నడుపితున్మ పాలకులుకు జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ లూ నచ్చడం లేదన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీరం చేస్తున్నది
గతంలో 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే భరించేది కానీ నేడు నరేంద్ర మోడీ ప్రధాని గారి నాయకత్వం ఉన్న కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు మాత్రమే తాను భరించి 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలని తన బాధ్యతలు నుంచి చేతులు దులుపుకున్నది అన్నారు
.కోలతల తో సంబందం లేకుండా కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫేస్ క్యాప్సిరింగ్ రెండు పూటలు చేయడం కార్మికుల పాలిట నరకప్రాయంగా మారిందన్నారు .
రెండు పూటల ఫోటో విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు.
ఎండలో పనిచేస్తున్న కార్మికులకు తమ సంఘాల ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ పాకెట్లు కూలీలకు పంపిణీ చేశారు డీహైడ్రేషన్ నుంచి శరీరాన్ని కాపాడుకోవాలని కూలీలకు సూచన చేశారు ఈ కార్యక్రమం లో డి వై ఎఫ్ ఐ నాయకులు చుక్క గోవిందు గోటూరు మల్లేష్ క్షేత్ర సహాయకుల సంఘం జిల్లా నాయకులు డి కృష్ణయ్య లు మాట్లడారు ఉపాధికూలీలు చెవుల భగవంతుడు ఎడిరింటి భగవంతు,చెవుల నరేష్,బల్ల దస్తప్ప కూర వెంకటప్ప తదితరులు ఉన్నారు



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

**- మిడ్జిల్, లింబ్య తండాలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పర్యటన**

**- లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని సూచన**



**మిడ్జిల్ / మహబూబ్‌నగర్, మే 9 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి పేద కుటుంబం ప్రభుత్వ సహాయంతో సొంత ఇంటిని నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు.

ఆదివారం మిడ్జిల్ మండలంలోని మిడ్జిల్, లింబ్య తండాలలో పర్యటించిన ఆయన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్లు మంజూరై ఇంకా నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి వారితో మాట్లాడారు. ప్రభుత్వం ఇల్లు లేని పేద కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తూ గృహ నిర్మాణానికి మంచి అవకాశం కల్పించిందని, ప్రతి లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముగ్గు పోసుకుని వెంటనే ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని అదనపు కలెక్టర్ కోరగా, గ్రామస్తులు త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఐకేపీ ద్వారా రుణ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల ఏపీఎంలకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో మంజూరైన ప్రతి ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అలాగే మండల స్థాయి హౌసింగ్ ఇంజనీర్లు నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలని సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి : సీఎస్ కె. రామకృష్ణారావు**

**- ఫార్మర్ రిజిస్ట్రీ, స్వీయ గణన, విద్యా వారోత్సవాలపై వీడియో కాన్ఫరెన్స్**



**మహబూబ్‌నగర్, మే 9 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.

ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, జనగణన-2027 స్వీయ గణన, విద్యా వారోత్సవాలపై శనివారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాలు, విద్యా, వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ అన్ని జిల్లాల్లో వంద శాతం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వీయ గణనకు మే 10 వరకు మాత్రమే గడువు ఉండడంతో ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వారంతా తప్పనిసరిగా స్వీయ గణన చేసుకోవాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పౌర సరఫరాలు, విద్యా, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనగణన-2027లో భాగంగా మే 10 వరకు ప్రజలు స్వీయ గణనలో వివరాలు నమోదు చేసుకునేలా విస్తృత చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యా వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే సెన్సస్ నిర్వహణపై సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, డీఎస్ఓ గంప శ్రీనివాస్, డీఎం సివిల్ సప్లై రవి నాయక్, జిల్లా సహకార అధికారి కృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. వెంకటేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన గాదిరాల్ హనుమన్న దేవాలయం

**- సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయం**

మహమ్మదాబాద్, మే 9 ( ప్రజా జ్యోతి ) : మహమ్మదాబాద్ మండలంలోని గాదిరాల్ ఆంజనేయ స్వామి దేవాలయం హనుమాన్ జయంతి బ్రహ్మోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. పిలిస్తే పలికే దేవుడిగా భక్తుల విశ్వాసాన్ని పొందిన ఆంజనేయ స్వామి ఆలయం ఒకప్పుడు కేవలం మండపంలోనే ఉండగా, గత కొన్ని సంవత్సరాల క్రితం భక్తుల సహకారంతో అద్భుతమైన దేవాలయంగా నిర్మించబడింది. ప్రస్తుతం ఆలయం చుట్టూ ప్రత్యేక అలంకరణలు, విద్యుత్ దీపాలు, కాషాయ జెండాలతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. రేపటి నుంచి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలకు సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకోనున్నారు. ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, మే 10న మహా గణపతి పూజ, గౌరీ పూజ, అఖండ దీపారాధనతో పాటు పార్వతి పరమేశ్వరుల కళ్యాణం నిర్వహించనున్నారు. మే 11న శ్రీరామ హోమం, హనుమత్ హోమం, రుద్ర హోమం కార్యక్రమాలు జరుగనున్నాయి. మే 12న తెల్లవారుజామున 4 గంటలకు స్వామివారి రథోత్సవం, పూర్ణాహుతి, పల్లకి సేవ, బోనాలతో ఉత్సవాలు ముగియనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేసి తమ భక్తిని చాటుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.



## డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగంపై నిషేధం:మల్దకల్ పోలీసులు



**మల్దకల్ 09(ప్రజా జ్యోతి):** మల్దకల్ ప్రాంతంలో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగాన్ని అనుమతించబోమని పోలీసులు స్పష్టం చేశారు.ప్రజల ప్రశాంతత,శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనుమతి లేకుండా డీజే సిస్టమ్‌లను వినియోగించినట్లయితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు,డీజే పరికరాలు,వాహనాలను జప్తు చేస్తామని పేర్కొన్నారు.ప్రజలు పోలీసు శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించి,ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు సహకరించాలని మల్దకల్ ఎస్సై కే.శ్రీహరి కోరారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన నాయకులు



**నారాయణపేట ప్రతినిధి మే 09 ప్రజా జ్యోతి**

ఈరోజు కోయిలకొండ మండలంలోని సురారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన నాయకులు.అనంతరం మాట్లాడుతూ

తెలంగాణలో సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని" ప్రవేశపెట్టింది. సొంత స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తూ, ఇల్లు లేని వారికి ఇల్లు కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ పథకం ద్వారా, 400-600 చదరపు ఫీట్ల విస్తీర్ణంలో లబ్ధిదారులకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది.ఇందిరమ్మ ఇండ్ల పథక లక్ష్యం: నిరుపేదలకు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపడం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు...ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీన్గరి రవీందర్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విద్యా సాగర్ గౌడ్, ఉప సర్పంచ్ అఖిల్ మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి గ్రామ పార్టీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి వార్డు సభ్యులు మొగులప్ప,వార్ల వెంకటయ్య శ్రీకృష్ణ,మైబు జనార్ధన్ రామచంద్రయ్య గొల్ల శేఖర్ గాజుల మొగులప్ప,జ్యోతి,శంకర్ బంటు బాలకిష్టయ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు...

## పెబ్బేరులో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం

పెబ్బేరు, మే 9 (ప్రజాజ్యోతి): పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు హాజరైన ఆయన వేద పండితుల సమక్షంలో దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నిరంజన్ రెడ్డిని ఆలయ మర్యాదలతో ఆహ్వానించి సన్మానించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ధ్వజస్తంభం, బొడ్రాయి స్థాపనలతో గ్రామ ప్రజలు ఐక్యతగా మెలిగి సుఖసంతోషాలతో, సౌభాగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఆహ్వాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**-ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియపై దృష్టి సారించాలి.**

**-విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి.**

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.**

నారాయణపేట ప్రతినిధి మే 09 ప్రజా జ్యోతి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై శనివారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ అన్ని జిల్లాలలో వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు ఒక్క రోజే మిగిలి ఉండడంతో ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వీరంతా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సిఎస్ సూచించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా



కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక వీసీలో పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యా వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో , జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బాల్ రాజ్, జిల్లా మేనేజర్ సైదులు , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డి ఈ ఓ గోవింద రాజులు, అధికారులు రాజేంద్ర ప్రసాద్, యాదయ్య శెట్టి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న కవిత మధుసూదన్ రెడ్డి

**- లబ్ధిదారులకు నూతన వస్త్రాల పంపిణీ**

**- సొంతింటి కల నెరవేర్చిన ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు**

**అడ్డకుల, మే 9 ( ప్రజా జ్యోతి ) :**

దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. జయమ్మ కుమార్, టక్కరి బారేశ్వరి–బలరాం, జరుపుల లక్ష్మీ, జరుపుల జ్యోతి–తులసీరామ్, బోయిని మణెమ్మ–నరసింహులు కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి సొంతింటి కలను నెరవేర్చిన ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు తమ కుటుంబం తరపున కొత్త బట్టలు అందజేసి నూతన వస్త్ర దానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు దశరథ్ రెడ్డి, విజయమోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి,



శేఖర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, వార్డు సభ్యులు సంధ్యారాణి, ప్రేమ్, మేఘనాథ్, కోఆప్షన్ సభ్యుడు షఫీ తదితరులు పాల్గొన్నారు.

16

# ధాన్యం రవాణా టెండర్లలో భారీ కుంభకోణం..!

**- ట్రాన్స్‌పోర్ట్ వాహనాల కాంట్రాక్టర్ల చేతివాటం..?**

**- ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**

**- బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

**పెబ్బేరు, మే 9 (ప్రజాజ్యోతి):**

జిల్లాలో ధాన్యం రవాణా టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందని, ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం పెబ్బేరు పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రారంభమై 15 రోజులు గడిచినా రవాణా సక్రమంగా జరగక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి గింజ కొనుగోలు చేస్తామని చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉందన్నారు. ధాన్యం రవాణా కోసం ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా జిల్లాను 9 సెక్టార్లుగా విభజించి టెండర్లు నిర్వహించారని తెలిపారు. ఒక్కో సెక్టారులో 14 నుంచి 16 టైర్లతో కూడిన 40 లారీల చొప్పున మొత్తం 360 వాహనాలను టెండర్లలో చూపించినప్పటికీ, అవి కేవలం పత్రాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. టెండర్లలో చూపించిన వాహనాలు ఫీల్డ్‌లో ఎక్కడా కనిపించడం లేదని, జీపీఎస్ వ్యవస్థ అమర్చి మార్కెట్‌లో తిరగాల్సిన లారీలు లేకపోవడంతో కొనుగోలు కేంద్రాలు, కల్లాల వద్ద ధాన్యం నిలిచిపోతోందన్నారు. ఈ అంశంపై అధికారులు విచారణ చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. గత ఏడాది రవాణా బిల్లులు కూడా పూర్తిగా చెల్లించలేదని లారీ అసోసియేషన్ సభ్యులు చెబుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంటనే లారీ కాంట్రాక్టర్లు, సివిల్ సప్లయ్స్, ఆర్టీఏ, సంబంధిత అధికారులతో సమావేశమై టెండర్లలో చూపించిన వాహనాలు విధుల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, నాయకులు రమేష్, యశ్వంత్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.




# మొక్కజొన్న రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోంది

**– రైతుల ఆందోళనకు మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి మద్దతు**

**– కొనుగోళ్లు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్**





**జడ్చర్ల, మే 9 ( ప్రజా జ్యోతి ) :**

జడ్చర్ల పత్తి మార్కెట్‌లో కొనుగోలు చేసిన మొక్కజొన్న పంటను గోదాంలకు తరలించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

జడ్చర్ల మండలం గంగాపూర్ వద్ద జాతీయ రహదారిపై ఆందోళన చేస్తున్న రైతులకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఐదు రోజుల క్రితమే అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు పరిష్కారం చేయకపోవడం దారుణమన్నారు.

నాగసాల గోదాం వద్ద 40 ట్రాక్టర్ల మొక్కజొన్న తీసుకెళ్లగా కేవలం నాలుగు ట్రాక్టర్లను మాత్రమే అన్‌లోడ్ చేసి, మిగతా రైతులను రాత్రంతా అక్కడే వేచిచూడాల్సిన పరిస్థితి తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.

జడ్చర్ల మార్కెట్‌లో ఉన్న సుమారు 40 వేల బస్తాల మొక్కజొన్నను వెంటనే గోదాంలకు తరలించి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని అన్నారు.మొక్కజొన్న సాగు విస్తీర్ణం, దిగుబడిపై సరైన అంచనా లేకపోవడం, గన్ని బ్యాగులు, హమాలీలు, లారీలు, గోదాంల ఏర్పాట్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ సమస్య తలెత్తిందని విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భారత్ రాష్ట్ర సమితి రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. రైతులకు ఎల్లప్పుడూ బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.

## ధాన్యం రవాణా వాహనానికి అగ్నిప్రమాదం

**-ఫైర్ సిబ్బంది అప్రమత్తతతో తప్పిన పెనుప్రమాదం**

నాగర్ కర్నూల్ : మే 09 (ప్రజా జ్యోతి)నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నాగనూలు గ్రామ సమీపంలో శనివారం ధాన్యం రావాణా చేస్తున్న వాహనానికి విద్యుత్ తీగలు తగిలి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.మిల్లు నుండి పిపిసి కేంద్రానికి ధాన్యాన్ని తరలిస్తుండగా ఈ ఘటన జరిగింది.ఎగిసి పడుతున్న మంటలను స్థానికులు గమనించి ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా అగ్నిమాపక సిబ్బంది యుద్ధ ప్రతిపదికన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పడంతో పెను ప్రమాదం తప్పింది.తక్షణమే స్పందించి ఆస్తి నష్టం,ప్రాణనష్టం జరగకుండా వెంటనే చర్యలు చేపట్టిన అగ్నిమాపక సిబ్బందిపై ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

